

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com


శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

గురువారం, 01 మే 2025

పేజీలు : 08




# సింహాచలం ఘటన దురదృష్టకరం



- భారీ వర్షం కారణంగా గోడ కూలి 7 మంది భక్తులు మృతి ఒకరికి గాయాలు
- ఘటనపై వెంటనే స్పందించిన సీఎం చంద్రబాబు
- మెరుగైన వైద్య సౌకర్యాలు అందించాలని, బాధితులకు అండగా నిలవాలని ఆదేశాలు
- ఘటనపై ముగ్గురు సభ్యులతో విచారణకు ఆదేశించిన సీఎం
- మృతుల కుటుంబాలకు రూ.25 లక్షలు, క్షతగాత్రుడికి రూ.3 లక్షలు ప్రకటించిన సీఎం చంద్రబాబు

ప్రగాఢ సానుభూతి ప్రకటించిన ప్రధాని నరేంద్ర మోదీ

మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రుడికి రూ.50వేలు ప్రకటించిన ప్రధాని

ఈ ఘటన మినహా భక్తులకు ఇబ్బందులు లేకుండా సజావుగా దర్శనం కొనసాగేలా చర్యలు

దర్శన ఏర్పాట్ల పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తున్న భక్తులు

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

నెల్లూరు, మేజర్‌న్యూస్ :

సింహాచలం ఆలయంలో ప్రకృతి వైపరీత్యం వలన భక్తులు ప్రాణాలు కోల్పోవడం దురదృష్టకరం, బాధాకరమని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామ నారాయణరెడ్డి దిగ్భ్రాంత్రి వ్యక్తం చేశారు. సింహాచలం ఘటనపై బుధవారం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విశాఖపట్టణం జిల్లా సింహాచలం వరాహలక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో ప్రతి ఏటా

-మిగతా 7 లో

## సింహాచలం ఘటన కలచివేసింది : ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి



సింహాచలం వరాహలక్ష్మీ నరసింహ స్వామివారి చందనోత్సవానికి వచ్చిన భక్తులపై గోడ కూలి 8 మంది మృతి చెందడం తనను తీవ్రంగా కలచి వేసిందని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. భారీ వర్షానికి గోడ కూలి ఈ దుర్ఘటన చోటు చేసుకోవడం బాధించిందన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే గాయపడిన వారు త్వరగా కోలుకోవాల న్నారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం రూ. 25 లక్షల పరిహారం ప్రకటించిందన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని ఆమె వెల్లడించారు.

## సింహాచలం ఘటన దిగ్భ్రాంతికి గురిచేసింది : ఎంపీ వేమిరెడ్డి



విశాఖ జిల్లా సింహాచలం అప్పన్న సన్నిధిలో గోడ కూలి 8 మంది భక్తులు ప్రాణాలు కోల్పోవడం తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని వెల్లడించారు. చనిపోయిన వారి కుటుంబాలకు ప్రభు త్వం ఒక్కొక్కరికి రూ. 25 లక్షల చొప్పున పరిహారం ప్రకటించిందని, గాయపడిన వారికి రూ. 3 లక్షల పరిహారం ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణ యించిందన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.

## జిల్లా ప్రజా పరిషత్ 2025-26 రూ. 379 కోట్లతో.. బడ్జెట్ ఆమోదం



- గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా పటిష్టమైన చర్యలు
- జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ

లోపల పేజీలో

## ఘోర రోడ్డు ప్రమాదం

- ఆరుగురు దుర్మరణం
- దుకాణంలోకి దూసుకెళ్లిన కారు
- దుకాణం ధ్వంసం.. కారు నుజ్జునుజ్జు



2లో

సీఎం పర్యటన ఏర్పాట్లపై

## అధికారులకు ఎస్పీ ఆదేశం



8లో..

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన పురస్కరించుకొని స్వయంగా కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్.. అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. - నెల్లూరు క్రైం :

## ఇసుక రీచ్‌లలో.. సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

### కమిషనర్ వైఓ నందన్

నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :

నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను కమిషనర్ వైవో నందన్ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా కమిషనర్ బుధవారం

-మిగతా 2లో



జిల్లా పరిషత్ 2025-26..

# రూ.379 కోట్లతో బడ్జెట్ ఆమోదం

## గ్రామాల్లో తాగునీటి కొరత లేకుండా పటిష్టమైన చర్యలు : జడ్పీ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** ప్రస్తుత వేసవి కాలంలో గ్రామాల్లో మంచినీటి కొరతలేకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ కోరారు. బుధవారం జెడ్పీ హాల్లో 2025-26 బడ్జెట్ ఆమోదం, ఇతర అంశాలకు సంబంధించి జిల్లా పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, కావలి ఎమ్మెల్యే కృష్ణరెడ్డి, డీఆర్వో ఉదయ భాస్కర్, జెడ్పీ సీఈఓ విద్యారమ పాల్గొన్నారు. వేసవిలో మంచి నీటి ఎద్దడి నివారణ చర్యలు, కావలి కాలువ మరమ్మత్తు పనులు, చింతారెడ్డిపాలెం వద్ద అండర్ పాస్ నిర్మాణం, జల్ జీవన్ మిషన్ పనులు, జెడ్పి గ్రాంట్ నిధులతో చేసే అభివృద్ధి పనుల శంఖుస్థాపనకు జెడ్పి ఛైర్‌పర్సన్, జెడ్పీటీసీ సభ్యులను ఆహ్వానించక పోవడం, పెండింగ్‌లో ఉన్న జెడ్పీటీసీ సభ్యుల గౌరవ వేతనం వంటి సమస్యలను సభ్యులు ప్రస్తావించారు. ప్రోటోకాల్ తప్పని సరిగా పాటించేవిధంగా అన్ని శాఖల అధికారులకు తెలియజేస్తామని డీఆర్వో తెలిపారు. అదేవిధంగా ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న జెడ్పీటీసీ సభ్యుల గౌరవ వేతనం గురించి జిల్లా కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి విన్నవిస్తామని జెడ్పీ సీఈఓ తెలి పారు. గత సమావేశంలో తాము అడిగిన ప్రశ్నలకు స్పందించి తీసుకున్న చర్యల





వివరాలను ఎమ్మెల్సీ బల్లి కళ్యాణ్ చక్రవర్తి తెలుసుకున్నారు. బడ్జెట్ ప్రతిపాదన లను వివిధ అంశాల వారీగా వివరిస్తూ గత సంవత్సర సవరించిన ఆదాయ వ్యయాలు, 2025-26 బడ్జెట్ ప్రతిపా దనలను డిప్యూటీ సీఈవో మోహన్‌రావు సభ ముందుంచారు. జెడ్పి ఛైర్‌పర్సన్ ఆనం అరుణ మ్మ మాట్లాడుతూ.. 2025-26 సంవత్సరానికి గాను ఉమ్మడి నెల్లూరు జిల్లా పరిషత్ బడ్జెట్ 379,80,03,800 రూపాయల అంచనాతో ఆమోదించినట్లుగా తెలిపారు. జిల్లా పరిషత్, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్ విభాగం యొక్క ఆదాయ వ్యయాలను కలుపుకొని తయారు చేసినట్లుగా వివరించారు. 2024-25 సంవత్సరానికి సవరించిన అంచనాలు ప్రకారం రూ.354 కోట్లు ఆదాయం గాను, రూ.343 కోట్లు వ్యయం గాను, అలాగే 2025-26 సంవ త్సరానికి బడ్జెట్ అంచనాలు 379 కోట్లుగా, వ్యయం 368 కోట్లుగా తయారు చేసి, 10 కోట్లు మిగులు బడ్జెట్‌తో అంచనాలు తయారు చేసినట్లుగా వివరించారు.



## ఇసుక రీచ్‌లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయండి

(మొదటి పేజీ తరువాయి)

స్థానిక బోడిగాడి తోట, సుభాన్ నగర్, దీన్ దయాళ్ నగర్, పొర్లుకట్ట, దొర తోపు, వెంకటేశ్వరపురం, టిడ్కో గృహ సముదాయాల ప్రాంగణం తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. సీసీ కెమెరాల పర్యవేక్షణలో రీచ్‌ల నుంచి ఇసుక రవాణా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక హరనాధపురంలోని కాలువపై ఉన్న ఆక్రమణలను స్వచ్ఛందంగా ఎవరికి వారే తొలగించుకోవాలని సూచించారు. బీవీఎస్ బాలికల పాఠశాలలో షటిల్ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంను, వాలీబాల్ కోర్టు నిర్మాణ పనులను కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్థానిక తడికల బజారు కూడలిలోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న అల్పాహారం నాణ్యతను తనిఖీ చేశారు. ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని క్యాంటీన్ నిర్వహకులకు కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఎస్ఈ రామ్‌మోహన్‌రావు, ఈఈ రహంతు జానీ, డీఈఈలు రఘురాం, ప్రసాద్, పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మజ్జిగ చలివేంద్రం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** స్థానిక ముత్తుకూరు సెంటర్‌లో మాగుంట శరత్ చంద్రారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మన ఊరు-మన బాధ్యతలో భాగంగా బుధవారం భారీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రంలో భాగంగా పుచ్చకాయలు, వాటర్ బాటిళ్లు, మజ్జిగ, సుగంధ వాటర్‌ను ప్రజలకు అందజేశారు. మాగుంట సేవా సమితి అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ.. వెయ్యి మందికి పైగా మజ్జిగ చలివేంద్రాన్ని ఉపయోగించు కున్నారన్నారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన మాగుంట శరత్ చంద్ర రెడ్డికి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏడాది క్రమం తప్ప కుండా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నిషాద్, అమన్, గురు కృష్ణ, దానా మహేష్, మోహన్, కిరీటీ, మోషే, సుకుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం - ఆరుగురు దుర్మరణం

- దుకాణంలోకి వేగంగా దూసుకెళ్లిన కారు
- దుకాణం ధ్వంసం.. కారు నుజ్జునుజ్జు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు మండల పరిధిలోని నెల్లూరు - ముంబాయి జాతీయ రహదారిపై బుధవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ప్రమాదంలో రమణయ్య అనే వ్యక్తితోపాటు మరో ఐదు మంది విద్యార్థులు దుర్మరణం చెందారు. మరో విద్యార్థి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. బుచ్చి నుంచి నెల్లూరు వైపు వస్తుండగా కోవూరు మండల పరిధిలోని పోతిరెడ్డిపాలెం సమీపంలో మార్గమధ్యంలో హైవేపై అదుపుతప్పి పక్కనే ఉన్న దుకాణంలోకి అతివేగంతో కారు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో దుకాణంలో ఉన్న రమణయ్య (55) వ్యక్తి దుర్మరణం చెందారు. కారులో ప్రయాణిస్తున్న ఓ కాలేజీకి చెందిన ఆరు మంది విద్యార్థులు కూడా మృతి చెందారు. విషయం తెలుసుకున్న సీఐ సుధాకర్ రెడ్డి తన సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని వివరాలు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనంతరం నారాయ ణ హాస్పిటల్‌కి వెళ్లి ప్రమాదానికి గల కారణాలను వివరాలను సేకరిస్తున్నారు. విద్యార్థులందరూ బుచ్చిరెడ్డి పాళెంలోని ఓ ఫంక్షన్ వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాదంలో మరణించిన వారు యగ్నేష్, జీవన్, నరేష్, అభిసాయి, అభిషేక్‌లుగా గుర్తించారు. విషయం తెలుసుకున్న వెంటనే పోలీసు ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ హాస్పిటల్‌కు జిల్లా అడిషనల్ ఎస్పీ సౌజన్య, రూరల్ డీఎస్పీ చేరుకుని ప్రమాదానికి గల కారణాలను తోటి విద్యార్థులను అడిగి తెలుసుకున్నా రు. పోస్టుమార్టం అనంతరం చనిపోయిన మృతదేహాల ను వారి తల్లిదండ్రులకు అందజేస్తామని పేర్కొన్నారు.







## పోతిరెడ్డిపాలెం దుర్ఘటన అత్యంత విషాదకరం - ఎంపీ వేమిరెడ్డి



కోవూరు నియోజకవర్గం పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడం అత్యంత విషాదకరమని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నారు. కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లడంతో ఇంటి యజమాని రమణయ్యతో పాటు నారాయణ మెడికల్ కాలేజీ విద్యార్థులు యగ్నేష్, జీవన్ నారాయణ, నరేష్, అభిసాయి, అభిషేక్ మృతి చెందడం తీవ్రంగా కలచివేసిందన్నారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని అన్నారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. అలాగే బాధిత కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యం ఇవ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

## వైద్య విద్యార్థుల మృతిపై ఆదాల దిగ్భ్రాంతి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఇటువంటి దుర్ఘటన చోటు చేసుకోవడం అత్యంత బాధాకరమని మాజీ ఎంపీ ఆదాల ప్రకటనలో విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేసి, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## వైద్య విద్యార్థుల మృతిపై మాజీ మంత్రి ప్రసన్నకుమార్ రెడ్డి దిగ్భ్రాంతి



కోవూరు మండలంలోని పోతిరెడ్డిపాలెం వద్ద జరిగిన కారు ప్రమాదంలో ఆరుగురు మృతి చెందడంపై మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర అధికారి ప్రతినిధి ప్రసన్న కుమార్ రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ముంబయి జాతీయ రహదారిపై ఉన్న పెట్రోల్‌బంకు వద్దకు రాగానే అదుపుతప్పిన కారు ఓ ఇంట్లోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ ఇంట్లో నివసిస్తున్న వెంకటరమణయ్య (50) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. కారులో ప్రయాణిస్తున్న ఆరుగురు వైద్య విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స పొందుతూ ఐదుగురు వైద్య విద్యార్థులు సైతం ప్రాణాలు కోల్పోవడంపై తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# ఉదయగిరిని నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం

- వైసీపీ నుండి టీడీపీలోనికి భారీగా చేరికలు
- నియోజకవర్గంలో ప్రతి గ్రామ రూపురేకులు మారుస్తా..
- ఉదయగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కాకర్ల సురేష్



**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వరికుంటపాడు మండలం జి.కొండరెడ్డిపల్లి గ్రామంలో సీసీ రోడ్ల శంకుస్థాపన నిర్మాణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పాల్గొన్నారు. ముందుగా మూలే వీరారెడ్డి అనుచర వర్గం, మండల నాయకులు, కార్యకర్తలు పూల వర్షం కురిపిస్తూ భారీ ఎత్తున బాణా సంచాలు పేల్చుతూ ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం వరికుంటపాడు మండలం జి.కొండారెడ్డి పల్లె గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు మూలే వీరారెడ్డి అనుచర వర్గం సుమారు 70 కుటుంబాలు వైసిపి పార్టీని వీడి బుధవారం మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తెలుగు దేశం పార్టీ కండవ కప్పి వైసిపి నాయకులను సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ మాట్లాడుతూ.. ఉదయగిరి నియోజక వర్గంలో 160 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలియజేశారు. ఇప్పటికే 100కోట్లు పనులు పూర్తికాగా 60 కోట్లకు ప్రతిపాదనలు జరిగి పనులు ప్రారంభించారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ రాష్ట్ర అభివృద్ధి కోసం అలుపెరుగని పోరాటం చేస్తూ రోజుకు 18 గంటలు పని చేస్తున్నారన్నారు. వారిని స్ఫూర్తిగా తీసుకొని ఉదయగిరి నియోజకవర్గంలో నేను కూడా రోజుకు 18 గంటలు పని చేస్తున్నట్లు తెలిపారు. సమిష్టిగా కృషి చేసి ఉదయగిరిని అభివృద్ధి పథంలో నడిపిద్దామని పిలుపునిచ్చారు. విభేదాలు వీడి కలిసికట్టుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న వరికుంటపాడు మండలం నాయకత్వాన్ని అభినందించారు. అనంతరం ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ శాలువాలు పూలమాలలలు గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ పొన్నుబోయిన చంచల్ బాబు యాదవ్, జడ్పీటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర, వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, గండిపాలెం ప్రాజెక్టు చైర్మన్ అడుసుపల్లి వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ రమణారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పోలిబోయన శ్రీకాంత్ తెలుగు యువత అధ్యక్షులు ముజ్జే లక్ష్మీనారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు నరసారెడ్డి, మాజీ మండల కన్వీనర్ చంద్ర వెంకయ్య, పేరం సుధాకర్ రెడ్డి, ఆరోను, లాభాను, కామేపల్లి వెంకటరత్నం, ఆంద్రా బాల గురువారెడ్డి, ఉదయగిరి నాయకులు బయన్న, షేక్ రియాజ్, బొజ్జ నరసింహులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# దామిశెట్టి ఉత్తరక్రియలకు హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** పట్టణంలోని ఇటీవల మృతి చెందిన దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు ఉత్తరక్రియలకు కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి తో కలిసి బీద రవిచంద్ర హాజరయ్యారు. అనంతరం మొదటిగా వారి చిత్రపటానికి నివాళులు అర్పించారు. అనంతరం మాట్లాడుతూ.. కావలి డిబిఎస్ కళాశాల చైర్మన్ దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు మరణం కావలికి తీరని లోటని, నాలుగు దశాబ్దాల పాటు సర్పంచిగా, కౌన్సిలర్‌గా, రైస్ మిల్లర్స్, ఆయిల్ డీలర్స్, అసోసియేషన్‌లో విశిష్ట సేవలు అందించారని తెలిపారు. రామిశెట్టి శ్రీనివాస్ నాయుడు కుటుంబ సభ్యుల సైతం ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పిటిసి, కేంద్ర సహకార బ్యాంకు సభ్యులుగా ప్రజలకు సేవలు అందిస్తూ ప్రజా జీవితంలోని ఉన్నారని అలాగే కాంగ్రెస్, టిడిపి, వైసిపిలో ఉన్నప్పటికీ పార్టీలకు అతీతంగా అందరితో సఖ్యతగా వారి కుటుంబ సభ్యులు ఉండేవారని తెలిపారు. దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని దైవాన్ని ప్రార్థిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వీఎస్‌యూలో ప్రారంభమైన మహిళల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం ప్రాంగణంలో అఖిల భారత ఇంటర్ యూనివర్సిటీ మహిళల సాఫ్ట్‌బాల్ టోర్నమెంట్ నేడు ఘనంగా ప్రారంభమైంది. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాస రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి హాజరయ్యారు. క్రీడాకారులతో పరిచయం అనంతరం, జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంతో టోర్నమెంట్‌ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ.. ఇలాంటి జాతీయ స్థాయి పోటీలు విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడమే కాకుండా, విశ్వవిద్యాలయ ఖ్యాతిని దేశవ్యాప్తంగా వ్యాప్తి చేస్తాయి.' అని తెలిపారు. ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసిన మౌలిక వసతులు అభినందనీయం. మహిళల కోసం నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ మహిళా సాధికారతకు తోడ్పడుతుంది. విద్యా, క్రీడా రంగాల్లో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోంది," అని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ఇన్‌ఛార్జ్ రిజిస్ట్రార్ డాక్టర్ కె. సునీత, వివిధ విశ్వవిద్యాలయాల క్రీడాకారులు, కోచ్‌లు, రిఫరీలు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## జనరల్ నాలెడ్జ్ పై అవగాహన



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** వేసవి విజ్ఞాన తరగతుల మూడవ రోజైన బుధవారం మర్రిపాడు శాఖ గ్రంథాలయంలో హాజరైన విద్యార్థులకు ఇన్‌చార్జ్ లైబ్రేరియన్ నారాయణ రావు జనరల్ నాలెడ్జ్ తెలుగు మాసాలు నక్షత్రాలు రాశులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ముందుగా హాజరైన విద్యార్థులు చేత తెలుగు కథల పుస్తకాలను చదివించడం జరిగింది. నేటి విద్యార్థులు ఆంగ్లమాధ్యంలో విద్యాభ్యాసం చేస్తున్నప్పటికీ మాతృభాషలో పరిజ్ఞానం కలిగి ఉంటేనే తెలుగు భాష పై పట్టు సాధించగలరని సూచించారు. తెలుగు కథల పుస్తకాలు నిత్యం చదవడం వల్ల సులభతరం అవుతుందని ఈ విషయంలో తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు. మర్రిపాడు గ్రంథాలయంలో ఈరోజు నుండి జూన్ ఆరో తేదీ వరకు ప్రతి బుధ గురువారాల్లో శిక్షణ తరగతులు నిర్వహించబడతాయని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రోత్సహించి హాజరయ్యే విధంగా కృషి చేయగలరని కోరడం జరిగింది. అనంతరం విద్యార్థిని విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ నిర్వహించడం జరిగింది.

## పక్కా గృహాల నిర్మాణానికి భూమిపూజ : బీజేపీ



**జలదంకి, మేజర్‌న్యూస్ :** బ్రాహ్మణక్రాక పంచాయతీలోని సురే ఈశ్వరరెడ్డి గిరిజన కాలనీలో బుధవారం పక్కా గృహాల నిర్మాణానికి బీజేపీ నాయకులు భూమి పూజ చేస్తారు. ఈ కార్యక్రమం ఒంటేరు రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం 60 శాతం రాష్ట్ర ప్రభుత్వం 40శాతం పక్కాగ్రహాల నిర్మాణానికి నిధులు లబ్ధిదారులకు అందుతాయి అన్నారు. అయితే గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులను కూడా లబ్ధిదారులకు మంజూరు చేయడంలో ఆలస్యం అయిందన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో భారతీయ జనతా పార్టీ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు చేసే విషయంలో ముందుంటుందని అన్నారు. కాలనీలో పొట్లూరు చెంచయ్య సతీమణి పద్మావతి ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ము డీ కిషోర్ రెడ్డి, మారెళ్ళ బ్రహ్మారెడ్డి, వడ్డే శ్రీనాథ్ రెడ్డి, రామాల కృష్ణారెడ్డి, కాలనీ స్థలదాత మేదరమెట్ల శివ లీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## దామిశెట్టి ఉత్తర క్రియల్లో వైసీపీ జిల్లా నాయకులు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల మృతి చెందిన డిబిఎస్ కళాశాల అధినేత చైర్మన్ దామిశెట్టి శ్రీనివాసన్ నాయుడు ఉత్తర కార్యక్రమంలో నెల్లూరు జిల్లా వైఎస్‌ఆర్సిపి నాయకులు ఎమ్మెల్సీ ఎం.మురళి కావలి నియోజక వర్గం వైఎస్‌ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి అలాగే సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కే.సంజీవయ్య నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి పాల్గొని మొదటి దామిశెట్టి శ్రీనివాస్ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వాటి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి కొద్ది నిమిషాలు మాట్లాడారు. కార్యక్రమంలో కావలి పట్టణ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

## జడ్పీ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ



**నెల్లూరు టౌన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు 2025 మార్చి నందు నిర్వహించిన 10వ తరగతి పరీక్షలలో 595 మార్కులు సాధించి మొదటి స్థానంలో నిలిచిన ఎం.పూజిత, 593 మార్కులు సాధించి రెండవ స్థానంలో నిలిచిన ఎండి.జువేరియా, 593 మార్కులు సాధించి మూడవ స్థానములో నిలిచిన ఇద్దరు విద్యార్థులు జి.జ్ఞాపిక, జి.భార్గవ్, విద్యార్థులకు అభినందన జ్ఞాపికలు బుధవారం అందచేశారు. జడ్పీ హైస్కూల్ విద్యార్థుల తోపాటు ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం ఎం.గిరిధర్ సింగ్‌ని, ప్రధానోపాధ్యాయులు హెచ్ఎం పి.శ్రీనివాసులుని, ప్రధానోపాధ్యాయులు సిహెచ్ మాలకొండయ్యని, ప్రధానోపాధ్యాయులు పి.నాగేశ్వరరావుని శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ మాట్లాడుతూ.. జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు క్రమ శిక్షణతో శ్రద్ధగా చదువుకొని పాఠశాలకు, ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు, జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొనిరావాలని వారి బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ ఎం.విద్యారమ, డిప్యూటీ సీఈవో మోహన్ రావు, విద్యాశాఖాధికారులు పాల్గొన్నారు.

# జాతీయతా భావనతో మెలగాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ నెల్లూరు లెఫ్టినెంట్ కమాండర్, క్యాంపు కమాండెంట్ గణేష్ గొదంగవే ఆధ్వర్యంలో 10 ఆంధ్ర నేవల్ యూనిట్ ఎన్‌సీసీ యాన్యువల్ ట్రైనింగ్ క్యాంప్–3 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం అక్షర విద్యాలయ నందు నిర్వహించారు. ఈ క్యాంపులో బుధవారం శారీరక వ్యాయామం, నౌక నమూనా నిర్మాణం, ఆయుధ శిక్షణ, పర్సనాలిటీ డెవలప్ మెంట్, ఎన్‌సీసీ జనరల్, సోషల్ అవేర్నెస్, రిగ్గింగ్, డిజాస్టర్ మేనేజ్ మెంట్, సీమాన్ షిప్, డ్రిల్, తదితర అంశాలపై కేడేట్లకు శిక్షణ నిచ్చారు. ఆరోగ్యం పరిశుభ్రత అంశంపై డాక్టర్ ప్రమోద్ వారి వైద్య సిబ్బంది, హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు, తదితరులు కేడేట్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రమోద్ మాట్లాడుతూ.. ఎండలు ఎక్కువగా ఉన్నందున ఆరోగ్యం యెడల తగు జాగ్రత్తలు తీసుకోవాలని, నీరు సరిపడా తాగాలని, వడ దెబ్బ తగలకుండా శిక్షణ పొందాలని, అవసరం అయితే ఓఆర్ఎస్ ప్యాకెట్లు వినియోగించుకోవాలని, రోజూ కనీసం ఓ గంట పాటు నడక, యోగ ఆసనాలు వేయడం, ధ్యానం చేయడం ఆటలు ఆడడం ద్వారా ఆరోగ్య వంత మైన భారతదేశాన్ని చూడగలమని అటువంటి ఆరోగ్య వంత మైన దేహంలో ఆరోగ్య వంతమైన దేశాన్ని చూడగలమని, దీనికొరకు యువత బాల్యం నుంచే మంచి ఆరోగ్య అలవాట్లు, క్రమశిక్షణ, జాతీయ భావనతో మెలగాలని, దేశభక్తి, సేవాభావం కలిగి ఉండాలని కేడేట్లకు ఉద్బోధించారు. అనంతరం క్యాంపు కమాన్డెంట్ గణేష్ గొదం గవే డాక్టర్ ప్రమోద్‌కి ఎన్‌సీసీ యూనిట్ తరపున జ్ఞాపికను అందజేసి సత్కరించారు. హెల్త్ సూపర్ వైజర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రోజుకు రెండు సార్లు స్నానం చేయాలని, ఆహారానికి ముందు, మల విసర్జన తర్వాత చేతులను సబ్బుతో శుభ్ర పరచుకోవాలని, చేతులను ఎలా శుభ్ర పరచుకోవాలో వివరించారు. అనంతరం ఆటలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ శిక్షణా కార్యక్రమంలో ఎన్సిసి అధికారులు గుండాల నరేంద్ర బాబు, మల్లికార్జున రెడ్డి, మస్తానయ్య, కొండారెడ్డి,విద్యా సాగర్, అరోరా, సాయి శంకరి, పీఐ స్టాఫ్ వైకుంఠం చీఫ్ ఇన్స్ట్రక్టర్, పెట్టీ ఆఫీసర్లు రంజన్, లోకేష్, లక్ష్మణ్, దీపక్,వెంకటేష్, రమణారావు, నవీన్, ఆఫీస్ సిబ్బంది సూపరింటెండెంట్ ముకుంద సాగర్, షిప్ మోడలింగ్ ఇన్స్ట్రక్టర్ రామన్, సీనియర్ అసిస్టెంట్లు షెహనాజ్ బేగం, కల్పన, జూనియర్ అసిస్టెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు. ఈ శిక్షణా శిభిరానికి మొత్తం 573 మంది ఎన్‌సీసీ క్యాడెట్లు హాజరై శిక్షణ పొందుతున్నారు.

# మే 18న వాసవి కన్యకాపరమేశ్వరి పునః ప్రతిష్ఠా కుంభాభిషేకం



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని నూతనంగా నిర్మించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం మే నెల 18వ తేదీన వాసవి మాత పునః ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవం కన్నుల పండుగలా జరగనుందని, శృంగేరీ జగద్గురు శ్రీ విధుశేఖర భారతీ స్వామివారి దివ్య ఆశీస్సులతో ఈ వేడుకలు మే 14వ తేదీ నుండి 18వ తేదీ వరకు అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ గౌరవాధ్యక్షులు కందుకూరు వెంకట సత్యనారాయణ, సభ్యులు కార్యక్రమం బ్రోచర్స్ ను ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. మే 13వ తేదీన పట్టణంలోని మహిళలు పెద్ద సంఖ్య లో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తారని వెల్లడించారు. మే 17వతేదీన స్వామి వారి పూర్ణకుంభ స్వాగతం ఉంటుందని, అనంతరం శృంగేరీ పీఠాధిపతుల అనుగ్రహ భాషణం ఉంటుందని వారు పేర్కొన్నారు. ముఖ్యమైన ఘట్టం పునః ప్రతిష్ఠా కుంభాభిషేకం మే 18వ తేదీన ఉదయం 9 గంటలకు శాస్త్రోక్తంగా జరుగుతుందని ఆలయ కమిటీ తెలిపారు. కుంభాభిషేకం అనంతరం భక్తులందరికీ అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు వారు వివరించారు. ఈ పునః ప్రతిష్ఠా మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో కమిటీ ప్రచార కార్యదర్శి సీవీసీ సత్యం, ప్రముఖులు ఒలేటి. నాగేశ్వరరావు, కోశాధికారి నల్లూరి రోశయ్య, అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్తా, గాదం శెట్టి వేణుగోపాల్, ఓరుగంటి. రామకృష్ణ, ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## బెడుసుపల్లిలో టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మండలంలోని బూదవాడ పంచాయతీ బెడుసుపల్లి గ్రామంలో సర్పంచ్ మంచాల హరిబాబు బుధవారం టీడీపీ సభ్యత్వ కార్డులను పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు. ఆ విషయాన్ని రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. అలాగే రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి, ఆత్మకూరు ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా నియోజకవర్గ అభివృద్ధి కొరకై పాటు పడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలను అమలు చేయనున్నట్లు తెలిపారు.

## కుట్టు శిక్షణను సద్వినియోగం చేసుకోండి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** కుట్టు శిక్షణ కేంద్రాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో అప్పాజీ పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాలాక్షేపం కోసం కుట్టు శిక్షణకు రాకుండా కుట్టులో ప్రతిభ కనపర్చి ఆర్థికంగా నిలబడాలన్నారు. ప్రస్తుతం కేంద్రంలో 134 మంది శిక్షణ తీసుకుంటున్నారన్నారు. 90 రోజుల శిక్షణ అనంతరం ప్రతిఒక్కరికి ప్రభుత్వం కుట్టు మిషన్ అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకురాలు నాజియాతాజున్, శిక్షకురాలు పద్మ తదితరులు పాల్గొన్నారు.

## చిత్రకళా శిక్షణ తరగతులు ప్రారంభం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక ఉన్నత పాఠశాలలో వేసవి దృష్ట్యా విద్యార్థులకు సంస్కార భారతి ఆధ్వర్యంలో బుధవారం ఎంపీడీవో అప్పాజీ చిత్రకళా శిక్షణ తరగతులు ప్రారంభించాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కండక్టర్, ప్రముఖ చిత్రకళాకారుడు సుదర్శన్ విద్యార్థులకు చిత్రకళలో శిక్షన ఇవ్వడం అభినందనీయమన్నారు. విద్యతోపాటు విద్యార్థులకు చిత్రకళ ఎంతో అవసరమన్నారు. ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకుని చిత్రకళలో రాణించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉద్యోగికి ఉద్యోగ విరమణ సహజమే

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉపాధ్యాయులు, ఉద్యోగులకు ఉద్యోగ విరమణ సహజమేనని ఎంఈవోలు షేక్ మస్తాన్వలి, శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని దుర్గంపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు షేక్ జాఫర్‌అహ్మద్ ఉద్యోగ విరమణ చేయుచున్న సందర్భంగా బుధవారం స్థానిక షాదీమంజిల్లో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జాఫర్‌అహ్మద్ 39 సంవత్సరాల పాటు ఉపాధ్యాయ వృత్తిని అంకితభావంతో నిర్వహించి ఎందరో విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దారన్నారు. ప్రతిఒక్కరు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అనంతరం ఉపాధ్యాయులు, బంధుమిత్రులు ఆయన్ను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత ఎంఈవోలు జీ.ఓబులరెడ్డి, అల్లాభకు, మాజీ జడ్పీటీసీ దుగ్గిరెడ్డి గురవారెడ్డి, దస్తగిరిఆహ్మద్, రామిరెడ్డి, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి డివిజన్‌లో దోమల నివారణకు చర్యలు తీసుకోండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో ప్రతి 14 రోజులకు ఒకసారి ఫాగింగ్ ప్రక్రియను అమలు చేస్తూ, ఆయిల్ బాల్స్ పిచికారి, గంబుజియా చేప పిల్లల పెంపకం తదితర కార్యక్రమాలతో దోమల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ. నందన్ సూచించారు. ఇంజనీరింగ్ విభాగం, పబ్లిక్ హెల్త్ విభాగం, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులతో సమీక్ష సమావేశాన్ని కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. పట్టణ పురపాలక శాఖ మంత్రివర్యులు డాక్టర్ పి.నారాయణ సూచనల మేరకు హ్యాండ్ ఫాగింగ్ మెషిన్ల ద్వారా ఉదయం 6 గంటల నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 4.30 నుంచి 7 గంటల వరకు మాత్రమే ఫాగింగ్ ప్రక్రియను అన్ని డివిజన్లలో పూర్తి చేయాలని సూచించారు. ప్రతిరోజు జరిపే ఫాగింగ్ ప్రక్రియ పూర్తి వివరాలను కార్యాలయంలోని ఉన్నతాధికారులకు తప్పనిసరిగా నివేదికలను నివేదించాలని కమిషనర్ సూచించారు. డ్రైను కాలువల పూడికతీత పనులతోపాటు పూర్తిస్థాయిలో సిల్ట్ తొలగించేందుకు నగరం మొత్తం చిన్న కాలువలు, పెద్ద కాలువలు మొత్తం డీసిల్టేషన్ పని మొదలు పెట్టనున్నామని రామలింగాపురం రోడ్డు నందు గ్యాంగ్ వర్క్ చేపట్టి డ్రైను కాలువలను ఆక్రమిస్తూ నిర్మించిన ఆక్రమణలు, ర్యాంపులు, మెట్లను తొలగించి వంద శాతం సిల్ట్ తొలగింపు పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. గత కొన్నేళ్ల నుంచి పేరుకుపోయిన సిల్ట్‌ను మిషన్ల సహాయంతో తొలగించడంతో దోమల ఎదుగుదలకు అవకాశం లేకుండా పోయిందని, వాటి పూర్తి నిర్మూలనకు పూడికతీత పనులు ఉపయుక్తమవుతాయని కమిషనర్ తెలిపారు. అదేవిధంగా 24 గంటల్లో గార్బేజిల నుంచి చెత్తను సేకరించే విధంగా ప్రణాళికలు రూపొందించుకుని, ఇంటింటి చెత్త సేకరణలో తప్పనిసరిగా తడి, పొడి చెత్తను విడిగా సేకరించేలా పారిశుద్ధ సిబ్బందిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. శానిటేషన్ మేస్త్రీలు విధుల్లో బాధ్యతగా వ్యవహరించాలని, విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని డివిజన్లలో క్రమం తప్పకుండా డ్రైన్ కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులను చేపట్టాలని, తడి పొడి చెత్తను విడివిడిగా సేకరించేలా సిబ్బందిని పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. అలాగే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కనెక్షన్లు తీసుకొని విషయంలో నగర ప్రజలకు అవగాహన కల్పించి కనెక్షన్లు తీసుకునేలా చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని వ్యాపారాలకు ట్రేడ్ లైసెన్సులు తప్పనిసరి అని, సచివాలయాల వారిగా సంబంధిత శానిటేషన్ కార్యదర్శులు వ్యాపారస్తులంతా ట్రేడ్ లైసెన్సులు తీసుకునేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్‌ఈ రామ్ మోహన్ రావు, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, మలేరియా విభాగం అధికారి జిజియా బాయి, వెటర్నరీ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్, సిటీ ప్లానర్ పద్మజ, శానిటేషన్ సూపర్వైజర్లు, ఇన్స్పెక్టర్లు, వార్డ్ సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు, మేస్త్రీలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్ధరాత్రైనా అనుకున్న టార్గెట్ పూర్తి చేయడమే లక్ష్యం



## జమ్మలపాలెం గ్రామ కమిటీ సమావేశంలో ఎమ్మెల్యే కాకర్ల

**జలదంకి, మేజర్‌న్యూస్ :** అర్ధరాత్రి ఐనా అనుకున్న టార్గెట్ పూర్తి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి జలదంకి మండలం జమ్మలపాలెం గ్రామ కమిటీల ఏర్పాటు కోసం గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్‌కి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి రాత్రి సమయంలో కూడా శ్రమ పడుతున్నారు, మాకంటే పర్వాలేదు ఒకరోజు అయినందున మేలుకుంటాము, మీరు ప్రతిరోజు అర్ధరాత్రి వరకు మా కోసం కష్టపడుతున్నారని, ఎమ్మెల్యేని అడగగా నేను ఒక లక్ష్యం అనుకుంటే ఆ లక్ష్యం సాధించేంతవరకు నిద్రపోను అని నా విజయానికి అదే దోహద పడిందని తెలిపారు. 24 గంటల్లో సుమారు 20 గంటల వరకు ప్రజల కోసం కష్టపడుతున్న ఎమ్మెల్యే మాకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు గ్రామస్తులు తెలియజేశారు. అనంతరం గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటి పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ కమిటీని మండల నాయకులు, గ్రామ నాయకుల సమక్షంలో ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నిర్ణయించారు. మే నెల 25 లోపల గ్రామ కమిటీలు మండల కమిటీలు ఏర్పాటు చేయడమే నా లక్ష్యం అని ఎమ్మెల్యే తెలియజేశారు. సమిష్టిగా విచ్చేసి గ్రామాన్ని ప్రగతి పథంలో నడిపించాలని నాయకులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుమోహన్ రెడ్డి పొలిటికల్ మేనేజర్ మాలేపాటి చైతన్య, వంటేరు జయ చంద్రారెడ్డి, భాస్కర్ రెడ్డి, మునగాల తిరుమల రెడ్డి, మధుబాబు, జమ్మలపాలెం టీడీపి నాయకులు సింగమనేని మనోజ్ కుమార్ యాదవ్, జాజుల కోటయ్య, కాకు శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్, కావలి చిన్న, అశోక్, చందు, గణేష్, మండలం, గ్రామ నాయకులు తదితరులు ఉన్నారు.

# పథకాలు అమలు చేయండంటే నోటీసులా : ఆర్‌పీఐ



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేసి పర్యటనలు జరుపుకోవాలని అన్నందుకు పోలీసులు నోటీసులు ఇవ్వడం దారుణంగా ఉందని ఆర్‌పీఐ జిల్లా అధ్యక్షులు ఎస్.కె మాబు మండిపడ్డారు. స్థానిక గాంధీ బొమ్మ వద్ద ఉన్న ఆర్‌పీఐ పార్టీ జిల్లా కార్యాలయం నందు బుధవారం ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగినందుకు నోటీసులు ఇవ్వడం అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజల గొంతును నొక్కేయడమేనని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా రాజాధికారాన్ని అనుభవిస్తున్న కూటమి ప్రభుత్వానికి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టపు రంగారావు నంబూరు గణేష్, దుంపల సుబ్బారావు, బత్తల మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.3కోట్లు విలువ చేసే పంచాయతీ స్థలాన్ని కాపాడండి



**పొదలకూరు, మేజర్‌న్యూస్ :** పట్టణం సత్యనారాయణ లే అవుట్ పబ్లిక్ పర్పస్ కోసం 286 అంకణాల స్థలంను కాపాడాలని టీడీపీ నేతలు కోరారు. ఈ సందర్భంగా ఏఎంసి వైస్ చైర్మన్ వెంపులూరి అరుణ, తెలుగుయువత ఉపాధ్యాక్షుడు బ్రహ్మదేవి. చంద్రశేఖర్, సత్యనారాయణ లేఅవుట్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టీడీపీ యువ నాయకుడు రావూరు సుదీర్ నాయుడు మాట్లాడుతూ.. పంచాయతీ స్థలం అని గతంలో పంచాయతీ అధికారులు బోర్డు నాటారు. గత రెండు రోజులు కిందట కొంతమంది వైసీపీ నాయుకులు పబ్లిక్ పర్పస్ కోసం వదిలిన స్థలాన్ని కూడా వదిలి పెట్టడం లేదన్నారు. ప్రస్తుతం దాని విలువ సుమారు 3 కోట్లు ఉంటుందన్నారు. అదేవిధంగా ఈ భూ మాఫియా చేసే వారిని వెంటనే అరెస్టు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, జిల్లా కలెక్టర్, స్పందించి స్థలాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమం టీడీపీ నాయకులు, రామలింగయ్య, కోవూరు. బక్కయ్య నాయుడు, పిన్నెల్లి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కామాక్షి గ్రానైట్స్ అండ్ మార్బుల్స్ ప్రారంభం



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** వింజమూరు కావలి రహదారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ సమీపంలో భాసిమ్ ఎరుకల నాయుడు దంపతులు ఏర్పాటు చేసుకున్న శ్రీ కామాక్షి గ్రానైట్స్ అండ్ మార్బుల్స్ షాపును ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. అర్చకులు ముందుగా ఆ దంపతులచే పూజా కార్యక్రమాలు జరిపించారు దుకాణ ఆవరణలో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితులలో ఇంటి నిర్మాణాలు జరుగుతున్న తరుణంలో ఇలాంటి దుకాణాలను ఏర్పాటు చేయడం ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. సామాన్య ప్రజలకు ధరలు అందుబాటులో ఉండే విధంగా నిర్ణయించి అందజేయాలని సూచించారు. క్రమక్రమంగా ఎకరం మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమాని కుటుంబ సభ్యులు బంధువులు తెలుగుదేశం నాయకులు జిల్లా తెలుగుదేశం కార్యకర్త కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్ మాజీ మండల కన్వీనర్ గూడా నర్సారెడ్డివి వెంకట సుబ్బారెడ్డి యారం కృష్ణయ్య మహేంద్ర ప్రసాద్ పి.మాల్యాద్రి నాయుడు కేవస్ నాయుడు ఎమ్మెస్ నాయుడు గురజాల వెంకటరమణయ్య గణపవరం సుదర్శన్ రెడ్డి తిరుపతి ఆచారి దుద్దుగుంట శ్రీనివాస్ రెడ్డి జనసేన మండలాధ్యక్షుడు బండారు సత్యనారాయణ వై.రమణారెడ్డి ఇతర నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.


## రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డిని కలిసిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** నెల్లూరులో జరుగుతున్న జడ్పీ సమావేశాల సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం నెల్లూరు రూరల్ టీడీపీ కార్యాలయానికి వెళ్లి రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డిని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం పలు రాజకీయ విషయాలను చర్చించుకోవడం జరిగింది.

# సోమిశెట్టి కుటుంబానికి అండగా ఉంటాం : వైసీపీ

### సోమిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన వైసీపీ నేతలు



**కావలి, మేజర్‌న్యూస్ :** ఇటీవల జమ్మూ కాశ్మీర్లో పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో మరణించిన నెల్లూరు జిల్లా కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ కుటుంబాన్ని బుధవారం మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ మేరీగా మురళి, కావలి నియోజకవర్గం వైసీపీ మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి, సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కే.సంజీవయ్య, నెల్లూరు రూరల్ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపి అనంతరం మరణించిన మధుసూదన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపారు. అనంతరం మాజీ కావలి శాసనసభ్యులు వారి కుటుంబానికి 5లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయుచున్నట్లు ఈ సందర్భంగా తెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఈ కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకునేందుకు మేము ఎల్లవేళలా తోడుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మాజీ కౌన్సిలర్స్, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలికలు కౌమార దశలో తగిన విధంగా నడుచుకోవాలి



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** బాలికలు కౌమార దశలో తగిన విధంగా జాగ్రత్తలు తీసుకొని నడుచుకోవాలని ఎంపీడీవో కే.శ్రీనివాసరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో కిశోర బాలికలు కౌమార దశకు రాగానే అనేక సమస్యలను ఎదుర్కొంటుంటారని ముఖ్యంగా ఆకర్షణ ప్రేమ తదితర సమస్యలను సమర్థవంతంగా ఆలోచించే విధంగా తన మానసిక ప్రవర్తనను ఉంచుకోవాలన్నారు. కౌమార దశలో మనసు చంచలంగా ఉంటుందని అలాంటప్పుడు ఏది మంచి ఏది చెడు అనేటువంటి ఆలోచన ఉండదని ఆయన తెలిపారు. అలాంటి సమయంలో తల్లిదండ్రుల పట్ల భయభక్తులు కలిగి ఉండాలని తెలిపారు. బాలికలు తమ జీవిత భవిష్యత్తును ఎంచుకొని అందుకు అనుగుణంగా ప్రవర్తించాలన్నారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ షకీలా మాట్లాడుతూ.. బాలికలు కౌమార దశకు రాగానే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు. రుతుక్రమం వ్యక్తిగత పరిశుభ్రత ఇతరుల పట్ల ఆకర్షణ ఇలాంటి విషయాలలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎప్పుడైనా ఎవరైనా ఎక్కడ తాకాలో ఎక్కడ తాకకూడదు తెలియజేశారు. బాలికల్లో తాకకూడని ప్రదేశాలలో తాకినట్లయితే తమ యొక్క ఆలోచన పరంపరలో మార్పులు వస్తాయని అప్పుడే జీవితగమనం ఈదారి తప్పుతుందని తెలిపారు. కాబట్టి తల్లిదండ్రులు కూడా బిడ్డల పట్ల తగిన జాగ్రత్తలు వహించాలన్నారు. వారికి తగిన విధంగా సూచనలు సలహాలు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు ఉన్నారు.

# విద్యార్థులకు చదవడం ఎంతో అవసరం

▸ జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ప్రస్తుతం విద్యార్థులకు రాయడం చదవడం తప్పనిసరిగా వచ్చి ఉండాలని జిల్లా గ్రంథాలయ కార్యదర్శి కుమార్ రాజా అన్నారు. గ్రంథాలయ వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా మూడవరోజు చదివించడం అనే కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రస్తుతం వేసవి సెలవులు ఉన్నందున చదవడం రాయడం నేర్చుకోవడానికి మంచి అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. గ్రంథాలయం ఆధ్వర్యంలో ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం విద్యార్థులకు ఒక వరంగా భావించాలన్నారు. ఏ భాష అయినా ఏదైనా చదవడం రాయడం తప్పనిసరి అని అన్నారు. కాబట్టి విద్యార్థులు కథలు చదివిన పాఠ్యాంశాలు చదివిన వ్యాసాలు చక్కగా చదవడం వచ్చినట్లయితే దోషాలు లేకుండా రాయగలుగుతారన్నారు. జిల్లాలోని 63 శాఖా గ్రంథాలయాలను సందర్శించానని అందులో జరుగుతున్న కార్యక్రమాలను పరిశీలించానన్నారు. వింజమూరులో గ్రంథాలయ అధికారి జ్యోతి కొండయ్య ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషదాయకమని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# రీ ఎంప్లాయిమెంట్‌లో ఎఫ్ఆర్ఎంగా డాక్టర్ డి.రామలింగయ్య



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** రీ ఎంప్లాయిమెంట్‌లో డాక్టర్ డి.రామలింగయ్య ఫిషరీస్ రిసోర్స్ మేనేజ్మెంట్‌గా నియామకమైనారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా ఆయన బుధవారం పదవీ బాధ్యతలు తీసుకున్నారు. మండల కేంద్రం ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ యూనివర్సిటీ నందు సంవత్సరం కాలం పాటు పనిచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం జీవో ఇచ్చింది. ఈ కళాశాలలో గతంలో ఆయన అసోసియేట్ డీన్, ప్రొఫెసర్‌గా బాధ్యతలు నిర్వహించి ఉన్నారు. నీతి, నిజాయితీగా పనిచేసి పదవి విరమణ పొందారు. మాస్టర్ ఆఫ్ ఫిషరీస్ సైన్స్ (ఎంఎఫ్ఎస్సి) పిహెచ్‌డి నందు ఎఫ్ఆర్ఎం హోదాలో టీచర్‌గా పని చేస్తారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు బాధ్యతలు స్వీకరించామన్నారు. ప్రభుత్వ అప్పగించిన బాధ్యతను క్రమశిక్షణతో నిర్వర్తిస్తూ మంచి పేరు తీసుకొస్తామన్నారు.

# పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కావ్య



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలోని వైకుంటపురంలో ఉన్న అన్నపుగుంట పూడిక తీత పనులను కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి బుధవారం ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. అక్కడ ప్రజలతో కలిసి మాట్లాడి సమస్యలు తెలుసుకుని ఆ సమస్యలపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అన్నపుగుంటలోకి మురికి నీరు చేరకుండా ఉండేందుకు చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. అలాగే పూడికతీత పనుల వలన దగ్గర్లో ఉండే బావులు, బోరులలో నీరు కలిసి పోయి కలుషితం కాకుండా ఉంటుందని వాటి కావాల్సిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజలు అధికారులు అందరి సూచనల సలహాలతో అన్నపు గుంటకు కొత్త రూపాన్ని తీసుకొస్తామని తెలిపారు. అలాగే వైకుంఠపుర ప్రాంత ప్రజలకు అన్నపుగుంట వలన ఎలాంటి ఇబ్బందులు రాబోవు రోజుల్లో తలెత్తకుండా ఉండేందుకు కూడా అన్ని చర్యలు అధికారులు తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డీఈ సాయిరాం, టీడీపీ నాయకులు కండ్లగుంట మధుబాబు నాయుడు, పొట్లూరు శ్రీనివాసులు, నాయకులు కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధి చంద్రబాబుకే సాధ్యం

▸ టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకే సాధ్యమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొన్నెబోయిన చెంచలబాబు యాదవ్ పేర్కొన్నారు. బుధవారం తన నివాసంలో విలేఖరులతో మాట్లాడుతూ.. శుక్రవారం దేశ ప్రధాని నరేంద్రమోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునః ప్రారంభించడంతో రాష్ట్రానికి మహర్దశ పట్టనుందన్నారు. సుమారు రూ.లక్ష కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతుండడంతో దేశంలోనే అద్భుతమైన రాజధానిగా అమరావతి కానుందన్నారు. రాజధాని నిర్మాణం కోసం 29 వేల మంది రైతులు 33 వేల ఎకరాల భూములను స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మూడు రాజధానుల పేరుతో అమరావతిని గాలికొదిలేశారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.7లక్షల కోట్ల విలువైన పరిశ్రమలు, సాఫ్ట్వేర్ కంపెనీలు, అభివృద్ధి పనులు చేపట్టి లక్షల మందికి ఉపాధి కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు జిల్లా నరసింహులు, నల్లిపోగు రాజా, శ్రీకుర్తి రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

### పలువురిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** బోగోలు మండలంలో ఇటీవల మరణించిన పలు వురు వ్యక్తుల నివాసంకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన కావలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బోగోలు మండల వైఎస్సార్సీపి అధ్యక్షుడు మద్దిబోయి వీర రఘు, వివిఆర్ పేట ఎంపీటీసీ సుందర్ రాజ్, యువత అధ్యక్షుడు మేకల శ్రీనివాసులు, గుత్తి సుధాకర్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వైయస్ షర్మిల వ్యాఖ్యలపై కేసు నమోదు చేయాలి : బీజేపీ




**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** ప్రధాని మోడీని ఈ దేశ ఇంటర్నల్ టెర్రరిస్ట్ అని ఇండియన్ ఇంటెలిజెన్స్ విఫలమన్న వ్యాఖ్యలపై ప్రభుత్వం పోలీసులు కేసు నమోదు చేయాలని బీజేపీ నేత మిడతల రమేష్ డిమాండ్ చేశారు. ఐదు రోజుల క్రితం విజయవాడలో మీడియా ముందు ఆంధ్ర కాంగ్రెస్ చీఫ్ వైయస్ షర్మిల కేంద్ర ప్రభుత్వంపై విద్వేష కుట్రపూరితమైన వ్యాఖ్యలు చేశారు. పహాల్గంలో జరిగిన ఉగ్రదాడిలో మతం లేదని, దేశం లోపల మతం పేరుతో యుద్ధం జరుగుతుందని వ్యాఖ్యానించారు. ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశ ఇంటర్నల్ టెర్రరిస్టూ. ఇండియన్ ఇంటెలిజెన్స్‌తోపాటు వ్యవస్థలన్నీ మోడీ కోసమే పనిచేస్తున్నాయని తమ వక్రబుద్ధిని షర్మిల బయటపెట్టారు. పహాల్గంలో పాక్ తీవ్రవాదుల మారణకాండకు మోడీ అమిత్షాలే బాధ్యులు. వీరిద్దరూ తక్షణం రాజీనామా చేయాలని షర్మిల చేసిన వ్యాఖ్యలపై ఆమెను అదుపులోకి తీసుకొని విచారణ చేయాలని రమేష్ డిమాండ్ చేశారు. వైయస్ షర్మిల వ్యాఖ్యలు పాక్ తీవ్రవాదాన్ని సమర్థించేలా ఉన్నాయి. ఉగ్రదాడి అనంతరం శత్రుదేశానికి మనకు యుద్ధ వాతావరణం నెలకొంటూ ఉంది. ఈ పరిస్థితుల్లో దేశానికి మద్దతు ఇవ్వాల్సింది పోయి ప్రజల మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు వైయస్ షర్మిల కుట్ర పన్నుతున్నారని ఆందోళన చెందుతున్నము. భారత ప్రభుత్వం ఉగ్ర మూకలను అంతమొందించే వరకు దేశ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనే వరకు షర్మిలాను అరెస్టు చేసి జనావాసాలకు దూరంగా ఉంచాలని రమేష్ డిమాండ్ చేశారు. యుద్ధ వాతావరణ సమయంలో దేశ ప్రధానిని ఇంటర్నల్ టెర్రరిస్ట్‌గా పేర్కొనడంపై ఎన్ఐఏ షర్మిలను విచారించాల్సిన అవసరం ఉందని రమేష్ కేంద్ర నిఘా సమస్యలకు ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు.

# మాగుంట శరత్ చంద్ర రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నగరంలోని స్థానిక ముత్తుకూరు సెంటర్‌లో మాగుంట శరత్ చంద్రారెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో మన ఊరు మన బాధ్యతలో భాగంగా బుధవారం భారీ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. చలివేంద్రంలో భాగంగా పుచ్చకాయలు వాటర్ బాటిల్లు మజ్జిగ సుగంధ వాటర్ ను స్థానిక ప్రజలకు అందజేశారు మాగుంట సేవా సమితి అధ్యక్షుడు సాయిబాబా మాట్లాడుతూ.. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. సుమారు వెయ్యి మందికి పైగా మజ్జిగ చలివేంద్రాన్ని ఉపయోగించుకున్నా రన్నారు. ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన మాగుంట శరత్ చంద్ర రెడ్డికి స్థానిక ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ప్రతి ఏడాది క్రమం తప్పకుండా చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో నిషాద్, అమన్, గురు కృష్ణ, దానా మహేష్, మోహన్, కిరీటీ, మోషే, సుకుమార్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# సింహాచలం ఘటన దురదృష్టకరం

*(మొదటి పేజీ తరువాయి)*

నిర్వహించే విశిష్టమైన నిజరూప దర్శనానికి లక్షలాదిగా భక్తులు విచ్చేస్తారన్నారు. ఈ నేపథ్యంలో బుధవారం తెల్లవారుజామున గాలులు, పిడుగులతో కూడిన భారీ వర్షం వలన సంభవించిన ప్రకృతి వైపరీత్యానికి స్వామివారి నిజరూప దర్శనానికి విచ్చేసిన ఏడుగురు భక్తులు మరణించగా, ఒకరు గాయపడినట్లు మంత్రి వెల్లడించారు. సీఎం ఆదేశాల మేరకు రెవెన్యూ శాఖ మంత్రులు అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర హెూం మంత్రి అనితను రాష్ట్ర ప్రభుత్వం తరఫున హుటాహుటిన ఘటన జరిగిన స్థలానికి పంపి సహాయ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి చెప్పారు. బుధవారం తెల్లవారుజామున 2 గంటలకు దర్శనాలు ప్రారంభం కాగా, అదే సమయం లో భారీ ఈదురు గాలులతో భారీ వర్షం కురవడం వలన కొండలపై నుంచి భారీగా వర్షం నీరు చేరడంతో ప్రహరీ గోడ కింద ఉన్న మట్టి అంతా కరిగి కొత్తగా కట్టిన ప్రహరీ గోడ పడిపోవడంతో ఈ ఘటన జరిగినట్లు మంత్రి చెప్పారు. అనేక ఆలయాలకు కేంద్ర ప్రభుత్వం పర్యాటక రంగం నుంచి ప్రసాదం స్కీం కింద ఆలయాల అభివృద్ధి నిర్మాణ పనులు చేపడుతుందని, ఒకవైపు శ్రీశైలం, మరోవైపు కనకదుర్గమ్మ ఆలయం కొన్ని అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద పూర్తయ్యాయని, సింహాచలంలో కూడా ఆలయ అభివృద్ధి పనులు ప్రసాదం స్కీం కింద ప్రారంభమైనట్లు చెప్పారు. అటు పర్యాటక రంగం, ఇటు దేవాదాయ శాఖ పర్యవేక్షణలో ఈ నిర్మాణ పనులు జరుగుతున్నట్లు చెప్పారు. సింహాచలంలో జరిగే చందనోత్సవం ప్రభుత్వ పండుగ గుర్తించడం జరిగిందని, దేవాదాయ శాఖ మంత్రిగా తాను, రెవిన్యూ శాఖ మంత్రి, హెూం మంత్రి, అనువంశిక ధర్మకర్తగా అశోక్ గజపతిరాజు దాదాపు రెండు నెలల నుంచి ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఘటన జరిగిన తదనంతరం సహాయక చర్యలు ముమ్మరం చేసి దూరప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు స్వామి వారి దర్శనం సజావుగా సాగేందుకు చర్యలు చేపట్టినట్లు చెప్పారు. దర్శనాలన్నీ ఎటువంటి ఆటంకం లేకుండా సజావుగా సాగుతున్నాయని, భక్తుల నుంచి కూడా ఏర్పాట్లపై మంచి స్పందన వస్తుందన్నారు. అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు అన్ని సజావుగా సాగాయని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు. ఈ ఒక్క దురదృష్ట ఘటన మినహా అంతా సజావుగా సాగుతుందన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విచారం వ్యక్తం చేసిందని, సింహాచలం ప్రమాద ఘటనపై ఉన్నతాధికారులు, మంత్రులతో సిఎం చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి తగిన ఆదేశాలిచ్చినట్లు చెప్పారు. ఘటనపై సీఎం చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారని, జిల్లా అధికారులతో మాట్లాడి ఘటన జరిగిన తీరు, క్షతగాత్రులకు అందుతున్న వైద్య సాయం వివరాలు తెలుసుకున్నట్లు చెప్పారు. గోడ కూలిన ఘటనపై ముగ్గురు సభ్యుల కమిటీతో విచారణకు సీఎం ఆదేశించారని, విచారణ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చనిపోయిన ఒక్కొక్కరికి 25 లక్షలు, గాయాలు పాలైన వారికి రూ.3 లక్షలతో పాటు వైద్య ఖర్చులను ప్రభుత్వం భరిస్తుందన్నారు. సింహాచల ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన ప్రగాఢ సానుభూతిని ప్రకటించారని, మృతుల కుటుంబాలకు కేంద్ర ప్రభుత్వం తరఫున రెండు లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించినట్లు మంత్రి చెప్పారు. బాధిత కుటుంబ సభ్యులకు దేవాదాయ శాఖలో పరిధిలోని ఆలయాల్లో అవుట్ సోర్సింగ్ విధానంలో ఉద్యోగ అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని, ఆ కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటా మని, మృతుల వివరాలను మంత్రి ఆనం ప్రకటిం చారు. మృతి చెందిన వారిలో విశాఖపట్నం మధురవాడకు చెందిన సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పిల్లా మహేష్, పిల్లా శైలజ దంపతులు, హెచ్‌బి కాలనీ విశాఖపట్నంకు చెందిన గుజ్జారి మహాలక్ష్మి, విశాఖపట్నం హెచ్బీ కాలనీ వెంకోజి పాలెంకు చెందిన పైలా వెంకటరత్నం, అంబాజీపేట, మాచవరం, తూర్పుగోదావరి జిల్లాకు చెందిన కుంపట్ల మణికంఠ ఈశ్వర శేషారావు, అడవివరం సింహాచలంకు చెందిన ఎడ్ల వెంకటరావు, కొర్లపాటి వారి పాలెం, అంబాజీపేట మాచవరం కు చెందిన పత్తి దుర్గా స్వామి నాయుడుగా మంత్రి ప్రకటించారు.

## మేకల నరేందర్ రెడ్డి పరామర్శించిన ఆనం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గ సమన్వ యకర్త ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధి లోని 22వ డివిజన్, బివి నగర్ మాజీ కార్పొరేటర్ మేకల నరేందర్ రెడ్డి తల్లి, వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ 22వ డివిజన్ నాయకులు శివ జయంత్ రెడ్డి అమ్మమ్మ సులోచనమ్మ స్వర్గస్తులైయ్యారు. వారి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి రావు శ్రీనివాస్ రావు, రాష్ట్ర బీసీ సెల్ జాయింట్ సెక్రెటరీ శ్యామ్ సింగ్, 23వ డివిజన్ వైసీపీ నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సూరిశెట్టి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తొమ్మిదవ వార్డు అరటి తోటలోన నివసిస్తున్న సూరిశెట్టి రమేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. తను రూరల్ పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్నారు. మృతి చెందిన విషయం తెలుసుకున్న కావలి మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మృతికి గల కారణాలు అడిగి కుటుంబ సభ్యుల ద్వారా తెలుసుకున్నారు. వీరితోపాటు కావలి పట్టణ వైసిపి నాయకులు రూరల్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఎస్ 360 క్రికెట్ టర్ఫ్ స్టేడియంను ప్రారంభించిన కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని జాతీయ రహదారి సాక్షి కార్యాలయం సమీపంలో ఎస్ 360 క్రికెట్ టర్ఫ్ ఇండోర్ స్టేడియంను తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. యువతలో క్రీడా నైపుణ్యాన్ని మరింత పెంచేందుకు ఈ స్టేడియాన్ని ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. యువత చదువు తోపాటు క్రీడల్లో కూడా రాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ 360 క్రికెట్ టర్ఫ్ నిర్వహకులు శ్యాం, తెలుగుదేశం పార్టీ నాయకులు పామూరు సుధాకర్ రెడ్డి, గీతాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి చిరునామాగా 22వ డివిజన్



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గిరిధర్ రెడ్డి సహాయ సహకారాలతో అభివృద్ధిలో 22వ డివిజన్‌ను చిరునామాగా నిలబెట్టామని స్థానిక కార్పొరేటర్ మూల విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. నగరంలోని స్థానిక బీవీనగర్ వద్ద బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తమ డివిజన్లో గత 11 నెలలుగా 2.40 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని, ఈ పనులన్నీ దాదాపు పూర్తి కావచ్చాయన్నారు. కేఎన్ఆర్ స్కూలు సమీపంలోని రైల్వే గేటు వద్ద ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉండేలా రైల్వే అండర్ బ్రిడ్జిని మంజూరు చేయడం వేలాది మంకి ఉపయోగకరమన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు నాయకులు కోటిరెడ్డి, కర్నాటి మల్లికార్జున్ రెడ్డి, యానా రెడ్డి, కొండారెడ్డి, వెంకటరమణయ్య, వెంకీ సాయి, చిట్టేటి సురేంద్ర, నరసింహులు, సుబ్బారెడ్డి, సుబ్బారావు, రాఘవులు, రమేష్ నాయుడు, రోహిణి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై అధికారులకు ఆదేశాలు

## స్వయంగా కాన్వాయ్ ట్రయల్ రన్ నిర్వహించిన ఎస్పీ



**నెల్లూరు క్రైం, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటన పురష్కరించుకొని స్వయంగా కాన్వాయ్ ట్రయిల్ రన్ నిర్వహించిన జిల్లా ఎస్పీ కృష్ణకాంత్.. అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఆత్మకూరుకు విచ్చేయనున్న సందర్భంగా.. 1075 మంది పోలీస్ అధికారులతో పకడ్బందీగా కట్టు ట్టమైన భద్రతా ఏర్పాట్లు పూర్తి చేశారు. నలిశెట్టి శ్రీధర్ గార్డెన్స్ కన్వెన్షన్ హాల్‌లో పోలీసు అధికారులు, సిబ్బంకి బ్రీఫింగ్ నిర్వహణ చేశారు. అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ఈ పర్యటనను కూడా విజయవంతం చేయాలని ఎస్పీ సూచించారు. పింఛన్ పంపిణీ, ఫైలాన్ ఆవిష్కరణ, ప్రజలతో ముఖాముఖి కార్యక్రమాలకు విచ్చేయుచున్నారు కనుక ఎవరికీ ఇబ్బంది లేకుండా, సున్నితంగా, స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. అప్రమత్తంగా ఉంటూ ట్రాఫిక్ సమస్య లేకుండా, పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే వాహనాలు నిలుపుకునేలా చూడాలన్నారు. ప్రధాన కూడళ్ళలో మూవబుల్ బ్యారికేట్స్ ఏర్పాటు చేసుకోవాలని, అందరూ సమయపాలన పాటిస్తూ, డ్యూటీ పాస్ పోర్ట్‌లో ఎవరికి నిర్ణయించిన ప్రదేశాలల్లో వారు తప్పక హాజరుగా ఉండాలన్నారు. ఎవరైనా గైర్హాజరు అయినట్లయితే తప్పకుండా శాఖా పరమైన చర్యలు తీసుకోబడతాయన్నారు. వీవీఐపీ కాన్వాయ్, కంటిన్ జెంట్ ప్లాన్‌తో పాటు బందోబస్త్ కూర్పు చేసి, ప్రధానంగా పార్కింగ్, ట్రాఫిక్ కాంపోనెంట్‌తో పాటు అన్ని సెక్టార్‌లు, రూట్, రూఫ్ టాప్ బందోబస్త్‌లు పటిష్టం చేశారు. కల్వర్ట్ చెకింగ్, బాంబ్, డాగ్ స్క్వాడ్‌లతో యాంటీ సబోటేజ్ చెకింగ్, ఆర్ఒపి, కూంబింగ్‌లు క్షుణ్ణంగా నిర్వహించాలని, వీవీఐపీ వ్యతిరేకశలో వాహనాల కదలికలు పూర్తిగా నిరోధించాలని ఆదేశాలు జారీ చేశారు. ప్రతిఒక్కరూ మాన్ ప్యాక్‌ను గమనిస్తూ ఉండాలని, అందరికీ భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని, డీ బ్రీఫింగ్ అయ్యేంత వరకు విధులలోనే ఉండాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు సందర్శించనున్న అన్నీ ప్రదేశాలలో పూర్తిస్థాయి కాన్వాయి ట్రయిల్ రన్ నిర్వహించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సౌజన్య, సబ్ కలెక్టర్, ఇంటిలిజెన్స్ అడిషనల్ ఎస్పీ, ఎస్బీ, నెల్లూరు టౌన్, రూరల్, కావలి, ఆత్మకూరు, కందుకూరు, ఏఆర్ అండ్ హెచ్‌జీ డీఎస్పీలు, ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్, ఆర్ఐ, సబ్ ఇన్‌స్పెక్టర్‌లు, డాగ్ స్క్వాడ్స్, బీడీ టీమ్స్, స్పెషల్ పార్టీలు, ఏఆర్, హోం గార్డ్స్, ఇతర అధికారులు, సిబ్బం పాల్గొన్నారు.

# సీఎం పర్యటనతో మారనున్న ఆత్మకూరు రూపురేఖలు

- పారిశ్రామిక ప్రగతే లక్ష్యంగా ఆత్మకూరు ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభోత్సవం
- పరిశ్రమల ఏర్పాటుతో యువతకు పెద్దఎత్తున ఉద్యోగ ఉపాధి అవకాశాలు
- ఆత్మకూరు నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలకు శ్రీకారం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనతో ఆత్మకూరు నియోజకవర్గ భవిష్యత్, రూపురేఖలు మారనున్నట్లు రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆకాంక్షించారు. బుధవారం ఉదయం నెల్లూరు సంతపేటలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెండోసారి ఆత్మకూరు నియోజకవర్గంలో పర్యటనకు రావడం చాలా సంతోషంగా వుందన్నారు. మొదటిసారి ఇరిగేషన్ ప్రాజెక్టుల పనుల నిమిత్తం సోమశిల పర్యటనకు వచ్చారని, నేడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఆత్మకూరు నుంచే శ్రీకారం చుట్టడం ఆత్మకూరుకు గర్వకారణమన్నారు. నారంపేట వద్ద ఏపీఐఐసీ ఆధ్వర్యంలో 173 ఎకరాల ఎంఎస్ఎంఈ ప్రాజెక్టులో రోడ్లు, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి భూమిని అభివృద్ధి చేశామని, సీఎం ఈ ప్రాంతాన్ని సందర్శించి ఎంఎస్ఎంఈ పార్క్ పైలాన్ ఆవిష్కరించి ప్రారంభిస్తారని, ఇక్కడి నుంచే రాష్ట్రవ్యాప్తంగా 50 పారిశ్రామికవాడలను సీఎం వర్చువల్‌గా శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేస్తారని మంత్రి చెప్పారు. ఆత్మకూరు నారంపేట ఏపీఐఐసి పార్కు ఏర్పాటుతో భారీగా పరిశ్రమలు ఈ ప్రాంతంలో ఏర్పాటు కానున్నట్లు మంత్రి చెప్పారు. ప్రతి కుటుంబంలో ఒకరు పారిశ్రామికవేత్తగా ఎదగాలన్నదే లక్ష్యంగా 2047 ప్రణాళికను సీఎం రూపొందించినట్లు చెప్పారు. మెట్టప్రాంత యువత భవిష్యత్, ఉపాధి ఉద్యోగాలకు ఈ పారిశ్రామికవాడ బాటలు వేస్తుందని మంత్రి ఆకాంక్షించారు. గురువారం ఉదయం షెడ్యూల్ ప్రకారం ఉదయం 11:30 కు ఆత్మకూరు లోని బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు సీఎం చేరుకుంటారని, అక్కడ ముఖ్యమంత్రికి ప్రజాప్రతినిధులు, అధికారులు స్వాగతం పలుకుతారని మంత్రి చెప్పారు. అనంతరం 11:50 కు నెల్లూరుపాలెం కు చేరుకుని ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారని, గిరిజనుల సమస్యలు తెలుసుకుంటారన్నారు. 12:10 నుండి 12:30 వరకు నెల్లూరుపాలెం గ్రామం లోని బిల్డింగ్ వర్కర్స్ తో ముఖాముఖిగా మాట్లాడతారన్నారు. అనంతరం 12:35 కు నారంపేట ఏపిఐఐసికు చేరుకుని ఎంఎస్ఎంఈ పార్క్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారని, అనంతరం 1:30 నుండి 3:00 వరకు ప్రజావేదికలో స్థానికులతో ముఖాముఖిలో పాల్గొంటారన్నారు. అనంతరం 3:05కు టిడ్కోగ్రౌండ్‌కు చేరుకుని 4:35 వరకు పార్టీ క్యాడర్‌తో మాట్లాడిన అనంతరం 4:40కు హెలిప్యాడ్‌కు చేరుకుని 5:45 కు ఉండవల్లి లోని ముఖ్యమంత్రి నివాసానికి చేరుకుంటారని ముఖ్యమంత్రి పర్యటన వివరాలను మంత్రి వెల్లడించారు. పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ సీఎం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపునిచ్చారు.

# నగరంలో పారిశుద్ధ్య పనులను పరిశీలన

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ చైతన్య పారిశుధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం స్థానిక 47 వ వార్డు నందు స్థానిక కార్పొరేటర్ పొట్లూరి రామకృష్ణ తో కలిసి పారిశుద్ధ్య పర్యవేక్షణ చేయడం జరిగింది. కమర్షియల్ ఏరియా అయినందువలన ఎక్కువ చెత్త జనరేట్ అవుతుందని, వాటితో పాటు స్థానికంగా ఉన్న బెంగాలీలు రాత్రి సమయంలో చెత్తను రోడ్డు పక్కన వేస్తున్నారని గమనించి అలా వేసేవారికి పెనాల్టీస్ విధించాల్సిందిగా ఆదేశించారు. అదేవిధంగా ఇప్పటికే 44, 46 వార్డుల్లో నైట్ శానిటేషన్ జరుగుతుందని, వాటితో పాటుగా 47లో కూడా నైట్ శానిటేషన్ చేయవలసిందిగా శానిటేషన్ సిబ్బందికి తగు సూచనలు చేశారు.



## నందనకు సీఎం పర్యటన ప్రత్యేక బాధ్యతలు



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నెల్లూరు జిల్లా ఆత్మకూరు పర్యటనను పురస్కరించుకొని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వైఓ నందన్‌కు ప్రత్యేక బాధ్యతలను కేటాయించారు. ముఖ్యమంత్రి సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలలో పారిశుధ్య పనుల నిర్వహణ, సుందరీకరణ పనులు, రోడ్ల మరమ్మతు పనులు, వివిఐపీల పార్కింగ్ నిర్వహణ, క్యాటరింగ్ విభాగం నిర్వహణ తదితర అంశాలపై పూర్తిస్థాయి అధికారిగా నందన్ నియమించబడ్డారు. ఈ ఉత్తర్వుల మేరకు కమిషనర్ వైఓ నందన్ బుధవారం ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

## ఫ్లై ఓవర్ బ్యూటీఫికేషన్ పనులకు శంకుస్థాపన



**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని 19వ డివిజన్‌లో ముత్తుకూరు గేటు వద్ద 89లక్షల రూపాయల వ్యయంతో ఫ్లై ఓవర్ బ్యూటిఫికేషన్ పనులకు బుధవారం నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, నెల్లూరు కార్పొరేషన్ కమిషనర్ వైఓనందన్, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డిలు ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. 19వ డివిజన్లో ఇప్పటి వరకు 6కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు దాదాపుగా నిధులు కేటాయించామని తెలియజేశారు. టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో 26 డివిజన్‌లలో ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మే 15వ తేదీ 330 అభివృద్ధి పనులకు 606 మంది కార్యకర్తల చేత ప్రారంభోత్సవాలు చేస్తామని తెలిపారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, అధికారులకు ఈ సందర్భంగా వారు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మారంరెడ్డి జ్యోతి ప్రియా, తెలుగుదేశం పార్టీ నాయకులు మదన్ కుమార్ రెడ్డి, దార్ల వెంకటేశ్వర్లు, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా కోటంరెడ్డి



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** మే 2వ తేదీన అమరావతిలో జరగనున్న రాజధాని పునః ప్రారంభ నిర్మాణ పనులకు సంబంధించి జరిగే ప్రధానమంత్రి సభకు సత్తెనపల్లి నియోజకవర్గ పరిశీలకులుగా టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డిని నియమించడంతో మాజీ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అనంతరం సత్తెనపల్లి నాయకులతో సమీక్ష సమావేశంలో టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పాల్గొన్నారు. అదేవిధంగా అమరావతిలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పర్యటనను విజయవంతం చేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.